కాళేశ్వరం ధర్మ సంకల్పమే..

మమ్మల్ని నడిపించింది

- గోదావరి తల్లి కన్నీటి గోస' యాత్ర విజయవంతమైంది
- 198 కిలోమీటర్ల మేర అపూర్వ స్వాగతాలు మరువలేం
- బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు కోరుకంటి చందర్

పెద్దపల్లి, మార్చి 23(నమస్తే తెలంగాణ): తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి దండగైన వ్యవసాయాన్ని పండుగలా మార్చితే, కాంగ్రెస్ రాజకీయ కక్షతో గోదావరిని ఎండబెట్టిందని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. తెలంగాణ రైతుల బతుకులను ఆగమైతుంటే కడుపు తరుక్కుపోయిందని, రైతులకు అండగా.. కాంగ్రెస్ కక్ష సాధింపులను ఎండగట్టాలని, కాళేశ్వరం ప్రాజెక్టు నిజా నిజాలను ప్రజలకు వివరించాలనే ఉద్దేశంతోనే 'గోదావరి తల్లి కన్నీటి గోస' పేరుతో మహా పాదయాత్రను చేపట్టామని వివరించారు. కేసీఆర్ కాళేశ్వరం ధర్మ సంకల్పమే తనను ప్రతి అడుగు వేయించిందని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న కోరుకంటి చందర్

యాత్ర విజయవంతమైంది..

పెద్దపల్లి జిల్లాలోని తన నియోజకవర్గం రామగుండంలోని గోదావరిఖనిలో గోదారి ఎప్పుడూ నిండుకుండలా ఉండేదని, కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో అడుగంటి పోయిందన్నారు. ఈ క్రమంలోనే స్థానిక తెలంగాణ ఉద్యమకారులు బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్ కుమార్, ముద్దసాని సంధ్యారెడ్డి పాదయాత్రకు ప్రణాళికలు సిద్ధం చేసి తన దృష్టికి తెచ్చారని, పార్టీ జిల్లా అధ్యక్షుడిగా.. వెంటనే స్పందించి వారి ఆలోచనకు అనుగుణంగా మహాపాదయాత్రను చేపట్టామన్నారు. ఈ నెల 17న గోదావరిఖని గోదావరి తీరం నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్రలో జిల్లాలోని పలువురు నాయకులు, కార్యకర్తలు తమ వెంట పాదం కదిపారన్నారు. ముఖ్యంగా మహిళలు తన వెంట 198కిలోమీటర్లను నడవడం నిజంగా తనలో నూతనోత్తేజాన్ని నింపిందన్నారు. పాదయాత్రగా బయలు దేరిన తమకు గ్రామ గ్రామాన ప్రజలు ఘనంగా స్వాగతాలు పలికి ఆహ్వానించారని, సాగు నీటికి, తాగునీటికి వారు పడుతున్న ఇబ్బందులను వివరించి తమను సన్మానిస్తూ, సత్కరిస్తూ, కేసీఆర్‌ను కీర్తిస్తూ, కాంగ్రెస్ పార్టీకి శాపనార్థాలు పెడుతూ ముందుకు నడిపించారన్నారు. సాగు నీటి కష్టాలను రైతులు వివరిస్తుంటే చాలా చోట్ల తనకూ కన్నీళ్లు ఆగలేదన్నారు. ఎక్కడ చూసినా కాంగ్రెస్ సర్కారు ప్రజలు ఘోరంగా తిడుతున్నారని తెలిపారు. ఆరు రోజులపాటు తన వెంట పాదయాత్రగా నడిచిన బొడ్డు రవీందర్, ఉప్పు రాజ్‌కుమార్, ముద్దసాని సంధ్యారెడ్డి, గుర్రం పద్మ, కల్వచర్ల కృష్ణవేణి, పెంట రాజేశ్, పాముకుంట్ల భాస్కర్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజు, కౌటం బాబు, బండారి ప్రవీన్, ఆర్మనపల్లి శ్రీనివాస్, కోడి రామకృష్ణ, బచ్చాల రాములు, ఇరుగురాళ్ల శ్రావణ్, బుర్ర వెంకన్న, ఆవునూరి వెంకటేష్, వెన్నం రవీందర్, నారాయణదాసు మారుతి, పల్లె మధు, కడమంచి శివ, రేబెల్లి సాగర్, రామరాజు, కిరన్‌జీ, బొడ్డుపల్లి శ్రీనివాస్, రాజేశ్, మేడి సదానందం, కిషన్ రెడ్డి, గాదె అంజలితో పాటుగా పాదయాత్ర చేసిన మరో 100మందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆ దేవుడి దీవెనలు, కేసీఆర్ ఆశీర్వాదం, ప్రజలిచ్చిన బలమే 198కిలో మీటర్ల దూరం తమను నడిపించిందన్నారు. తమ పాదయాత్రకు అండగా నిలిచిన పార్టీ అధినేతలు కేసీఆర్, కేటీఆర్, కల్వకుంట్ల కవిత, హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, రసమయి బాలకిషన్, వంటేరు ప్రతాప్‌రెడ్డి, జిల్లా నాయకులు పుట్ట మధూకర్, దాసరి మనోహర్‌రెడ్డి, మూల విజయరెడ్డి, చిరుమల్ల రాకేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, గంటా రాములు, ఆముల నారాయణ, తగరం శంకర్‌లాల్, దాసరి ఉషా, గోపు ఐలయ్య, మురళీధర్‌రావులతో పాటు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వీ కన్వెన్షన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలించ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేటీఆర్ తన ప్రసంగంతో నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. వచ్చే నెల 27న వరంగల్ లో జరిగే రజతోత్సవం సభకు కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలునిచ్చారు. అంతకు ముందు సభా వేదికపై పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ తదితరులు కేటీఆర్‌కు పూలమొక్కలు అందజేసి, సన్మానించారు.

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్

సన్నాహక సభకు తరలిన గులాబీ దండు

పెద్దపల్లిలో నినాదాలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

పెద్దపల్లి/మంథని/ధర్మారం/కమాన్‌పూర్, మార్చి23: బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. పెద్దపల్లి నియోజక వర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రత్యేక బస్సులు, వాహనాల్లో నియోజకవర్గం నుంచి తరలివెళ్లారు. ఈ సందర్భంగా జై తెలంగాణ... జై కేసీఆర్ అంటూ నినాదాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా పెద్దపల్లిలో మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్యక్షతన నిర్వహించే రజతోత్సవ సన్నాహక సభకు నియోజక వర్గం నుంచి దాదాపు 1500 మందిని ప్రత్యేక బస్సుల్లో తరలించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై అనతి కాలంలో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. పెద్దపల్లి పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజు కుమార్, మండల అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీ ముత్యాల రాజయ్య, మాజీ ఎంపీటీసీలు, మండల రాంరెడ్డి, ముత్యాల రాము, ముఖ్య నాయకులు మెట్టు సమ్మయ్య గౌడ్, వెన్నం రవిందర్,ఆవుల సంతోష్, జక్కుల శ్రీకాంత్, బాలసాని నరేశ్ గౌడ్, పెంచాల శ్రీకాంత్, మ్యాకల రాజేశం, తోట క్రాంతన్న, ఐలి సత్తయ్య, కాల్వ శంకర్, శ్రీరాములు నర్సినహచారి ,మొండేడెద్దుల రాయమల్లు, కాదశి దుర్గయ్య, బుర్ర అంజయ్య గౌడ్, మాదారపు వేణుగోపాల రావు, పాల తిరుపతి రావు, గాండ్ల వెంకన్న, పూదరి మల్లేశం,కుమ్మరి బిక్షపతి, కలవేణి నరేష్, పొలంపెల్లి నరేశ్, సిద్దిరాల సత్యం, కొయ్యడ శ్రీనివాస్, కార్యకర్తలు వెళ్లారు.

మంథని నియోజకవర్గం నుంచి

మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలకు నుంచి బీఆర్ఎస్ నాయకులు కరీంనగర్‌కు తరలి వెళ్లారు. మంథని నుంచి నాయకులు ఎగోలపు శంకర్ గౌడ్, ఆరెపల్లి కుమార్, కాయితీ సమ్మయ్య, పెడగ శ్రీనివాస్, కమాన్‌పూర్ నుంచి బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటి కొండ శంకర్, యూత్ మండల అధ్యక్షుడు బొమ్మగాని అనిల్ గౌడ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ వైస్ ఎంపీపీ కొట్టె భూమయ్య, మాజీ సర్పంచ్ కొండ వెంకటేష్, మాజీ ఉప సర్పంచులు పోలుదాసరి సాయికుమార్, జాబు సతీష్, నాయకులు నీలం శ్రీనివాస్, బైరి అంజయ్య గౌడ్, తోట వీరయ్య, తోట రాజ్‌కుమార్, సుధాకర్, కుందారపు సత్యనారాయణ, మట్ట శంకర్, చొప్పరి శ్రీనివాస్, అనవేన ప్రవీణ్, కార్యకర్తలు ఉన్నారు.

ధర్మారం నుంచి

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో ధర్మారం మండల నుంచి నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, పార్టి సీనియర్ నేత పూస్కూరు జితేందర్‌రావు, నాయకులు గుర్రం మోహన్ రెడ్డి, పూస్కూరు రామారావు,కాంపెల్లి చంద్ర శేఖర్,పాక వెంకటేశం,ఎండీ రఫి, ఆవుల శ్రీనివాస్, ఆవుల వేణు, ధర్మారం మాజీ ఉప సర్పంచ్ ఆవుల లత, పార్టీ అనుబంధ మండలాధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

మంథని : నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్: సన్నాహక సభకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

గ్రామీణ కళలను ప్రోత్సహించాలి

కుమ్మరికుంటలో ప్రత్యేక పూజలు చేస్తున్న దారబోయిన నరసింహంయాదవ్

జూలపల్లి, మార్చి 23 : గ్రామీణ కళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు దారబోయిన నరసింహంయాదవ్ కోరారు. కుమ్మరికుంటలో ఈ నెల 30 నుంచి మూడు రోజులపాటు రామాంజనేయ భక్త మండలి ఆధ్వర్యంలో 'చిరుతల రామాయణం' నాటక ప్రదర్శించనున్నారు. ఈ సందర్భంగా ఇంటికో బోనం చొప్పున మహిళలు డప్పు చప్పుళ్లతో పోచమ్మ తల్లి ఆలయానికి తరలి వెళ్లారు. అమ్మవారికి బోనాలు సమర్పించి పూజలు చేశారు. ఈ సందర్భంగా నరసింహంయాదవ్ కళాకారులబ రూ. 5016 విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కళాకారులు కుంట రాజేశ్వర్‌రెడ్డి, కామ రాజు, శాతళ్ల కాంతయ్య, చీకట్ల కుమార్, సాదుల రాజయ్య, తుమ్మ మధు, పొన్నం రమేశ్, ఈర్ల స్వామి, దిడ్డి శంకరయ్య, విలాసాగరపు కుమార్, శిక్షకులు మానుపాటి శ్రీనివాస్, సాగర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-330667-All

EAPCET NEET
ONLINE CRASH COURSE
30 days @ Rs 8888/-
TEST SERIES
5 Grand Tests @ 888/-
50% Discount Today
Call: 8645 322 633
Jatadhara Ed Tech

EAPCET (Demo on 24-3-2025)
POLYCET (Demo on 6-4-2025)
Advance 10th :Maths, Physical Science, Biology (State & CBSE Classes Starts From 25-4-2025)
6th to 9th IIT Foundation
I to V Class : Foundation Course (Classes starts From 25-4-2025)
VARSHINI TUTIONS
Opp: Srikanth Dental Hospital Kalyannagar, Godavarikhani.
Cell: 9866117748

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

రైతు సంక్షేమం కోసమే సహకార సంఘాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సుల్తానాబాద్‌రూరల్,మార్చి23: రైతుల సంక్షేమం కోసమే పీఏసీఎస్‌లు పని చేస్తున్నాయని ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. చిన్నకల్వల పీఏసీఎస్‌లో ఆదివారం మహాజన సభ కార్యక్రమం నిర్వహించారు. సీఈవో రమేశ్ సంఘం లావాదేవిల నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులకు ఎరువులు, విత్తనాలను అందించేందుకు గ్రామాల్లో గోదాములు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, విండో చైర్మన్ మోహన్‌రావు ,వైస్ చైర్మన్ రాజు, సీఈవో రమేశ్, పాలకవర్గం సభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రైతులు ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కాల్వశ్రీరాంపూర్, మార్చి23: భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోఆర్డినేటర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెప్యాల రాజేశ్వర్‌రావు అన్నారు. కాల్వశ్రీరాంపూర్ మాజీ ఉప సర్పంచ్ సుదాటి కరుణాకర్‌రావు కుమార్తె మాన్వికరావు జన్మదినం సందర్భంగా ఆదివారం కాల్వశ్రీరాంపూర్‌లో మొక్కలు నాటారు. ఇక్కడ రాష్ట్ర రైస్ మిల్ అసోషియేషన్ ఉపాధ్యాక్షుడు కల్లెపు మోహన్‌రావు, బీఆర్ఎస్ నాయకులు నవీన్ రావు,పురుషోత్తం, రామారావు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

గోదావరిఖని, మార్చి 23: రామగుండం నియోజకవర్గంలో 148 మందికి కల్యాణలక్ష్మి, 23 మందికి షాదీ ముబారక్ చెక్కులను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం పంపిణీ చేశారు. ఇక్కడ రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, నాయకులు ఉన్నారు. సింగరేణి ఆర్జీ-1 ఆధ్వర్యంలో గోదావరి తీరంలోని సమ్మక్క సారలమ్మ గుడి వద్ద చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ భూమిపూజ చేశారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, అధికారులు, నాయకులు ఉన్నారు. పట్టణంలోని ఫారింక్లైన్ ఈద్గా సమీపంలోని కబ్రస్తాన్ ప్రహారీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

ఏప్రిల్‌లో ఆటో రథయాత్ర

గోదావరిఖని/కోల్‌సిటీ, మార్చి 23: రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న మోసాన్ని, ఆటోడ్రైవర్ల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి ఏప్రిల్ మొదటి వారంలో ఆటో రథయాత్ర ప్రారంభించనున్నట్లు ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ తెలిపారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆటో జేఏసీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫోస్టోలో ఆటో డ్రైవర్లకు పొందుపరిచిన బడ్జెట్ కేటాయింపులో ప్రత్యేక ఆటో కార్పొరేషన్, 12వేల ఆర్థిక సాయం, ఇతర హామిలను అమలు చేయకపోవడాన్ని జేఏసీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల గోసను ప్రభుత్వానికి తెలియజేసేందుకు నెల పాటు రథయాత్రకు శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 27 వరకు జరిగే అసెంబ్లీ సమావేశాల్లో ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ రాష్ట్ర నాయకులు నీలారపు రవి, ఉపాధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసిపేట రాజయ్య, కోశాధికారి వెంకట్‌రెడ్డి, గాజుల రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ ప్రభుత్వ లోటును పూడ్చిన వీహెచ్ఆర్ ఫౌండేషన్

- ఖనిలో 500 కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

రంజాన్ తోఫా అందజేస్తున్న వీహెచ్ఆర్ సభ్యులు

కోల్‌సిటీ, మార్చి 23: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రంజాన్ పండుగకు నిరుపేద ముస్లిం కుటుంబాలకు కేసీఆర్ కానుకలు అందించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వ విస్మరించడంతో, కేసీఆర్ ప్రభుత్వం లేని లోటును వీహెచ్ఆర్ ఫౌండేషన్ తీర్చింది. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వ్యాళ్ల హరీష్‌రెడ్డి సహకారంతో రామగుండం నగర పాలక సంస్థ మాజీ కో-ఆప్షన్ తస్నీం భాను, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జాహెద్ పాషా దాదాపు 500 నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించి వారిలో ఆనందం నింపారు. గోదావరిఖనిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు జమీలుద్దిన్, వీహెచ్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, రంజాన్ తోఫా పంపిణీ చేశారు. మైనార్టీ నాయకులు, వీహెచ్ఆర్ సభ్యులు మున్వర్, సిగిరి రాము, ఫయాజ్ అలీ, హుస్సేన్, టిప్పు సుల్తాన్, పొలాడి శ్రీనివాస రావు, వంశీకృష్ణ, కొండ సురేష్, నర్సింగరావు, కడార్ల శ్రీధర్, అన్ను, బురహాన్ ముస్లిం మహిళలు పాల్గొన్నారు.

మే 20న టోకెన్ సమ్మె

గోదావరిఖని, మార్చి 23: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు మే 20న సింగరేణిలో కూడా ఒక రోజు టోకెన్ సమ్మె చేయాలని గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్, అదనపు ప్రధానకార్యదర్శి మిర్యాల రంగయ్య కోరారు. గోదావరిఖనిలో జరిగిన యూనియన్ కేంద్ర ఆఫీస్ బేరర్స్, బ్రాంచీ కార్యదర్శుల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణికి కొత్త గనులు వస్తేనే సంస్థకు మనుగడని, స్ట్రక్చర్ సమావేశాల్లో అంగీకరించిన డిమాండ్‌లను త్వరగా అమలు చేయాలన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ నాయకులు మెస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లాగౌడ్, ఎల్ ప్రకావ్, కవ్వంపల్లి స్వామి, బాజీసైదా, తిరుపతి, రాంగోపాల్, కిషన్‌రావు, కొమురయ్య, తదితరులు ఉన్నారు.

చికిత్సపొందుతూ ఒకరి మృతి

జ్యోతినగర్(రామగుండం), మార్చి 23: రామగుండం మజీద్ చౌరస్తాకు చెందిన మహ్మద్ అజీమ్(40) చికిత్సపొందుతూ ఆదివారం మృతిచెందాడు. రామగుండం ఎస్ఐ సంధ్యారాణి తెలిపిన వివరాల ప్రకారం అజీమ్‌కు ఆరోగ్యం సరిగా లేక ఇంట్లో ఉంటున్నాడు. శనివారం వంట నూనె, చికెన్ ఇంటికి తీసుకువచ్చి వండుకున్నాడు. వంట నూనె దుర్వాసన రావడంతో భార్య వద్దని చెప్పినా వినకుండా అదే నూనెతోనే వంట చేసుకొని తిన్నాడు. తర్వాత విరోచనాలు అయ్యాయి. 108లో గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించగా చికిత్సపొందుతూ అజామ్ ఆదివారం మృతిచెందాడు.

భగవద్గీత విజయోత్సవం

మంథని, మార్చి 23: ధర్మ పరిరక్షణ కోసం ఆవిర్భవించిందే భగవద్గీత అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో సామూహిక భగవద్గీత విజయోత్సవాన్ని పట్టణంలోని నృసింహ శివకిరణ్‌గార్డెన్స్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. మంథని ప్రాంతంలో ఏక ధాటిగా 665 రోజుల పాటు 665ఇండ్లలో గీతా పారాయణం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. సామూహిక భగవద్గీత పారాయణానికి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

పంటల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్, మార్చి 23: అంకంపల్లి లో అకాల వర్షానికి నేలవాలిన మక్కజొన్న పంటలను మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి ఆదివారం రైతులతో కలిసి పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.40వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కమాన్‌పూర్‌లో ఆటో బోల్తా

కమాన్‌పూర్, మార్చి 23: మండల కేంద్రంలోని పిల్లిపల్లె రహదారిలో ఆదివారం ఓ కెనాల్‌లో బోల్తా పడింది. అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. జూలపల్లికి చెందిన అరుణ్ తన ఆటోలో కుటుంబ సభ్యులతో కలిసి పిల్లిపల్లెలోని రేణుక ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాలకు దర్శనానికి బయలు దేరారు. రహదారిపై కుక్క అడ్డుగా రావడంతో ఆటో నడుపుతున్న అరుణ్ బ్రేక్ వేయగా అదుపు తప్పి పక్కన ఉన్న కెనాల్‌లో పడింది. ఆ వాహనంలో ఉన్న అరుణ్ కుటుంబ సభ్యులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

ప్రతి రైతుకూ పరిహారం అందిస్తాం

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- వడగండ్లకు దెబ్బతిన్న పంటల పరిశీలన

మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

జూలపల్లి/ఎలిగేడు/పెద్దపల్లి టౌన్, మార్చి 23 : అకాల వర్షాలకు నష్టపోయిన పంటల కు పరిహారం అందించి ఆదుకుంటామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హామీ ఇచ్చారు. జూలపల్లి మండల కేంద్రంతో పాటు కోనరావుపేట, ఎలిగేడు మండలం ధూళికట్ట, పెద్దపల్లి మండలం చీకురాయి, భోజన్నపేట, హన్మంతునిపేటలో వడగండ్ల వానకు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, ఏవోలు, ఏఈవోలు, ఆయా గ్రామాల రైతులతో కలిసి ఆదివారం పరిశీలించారు. చేతికి వచ్చే చివరి దశలో రాళ్ల వాన పంటల్ని పొట్టన పెట్టుకోవడం బాధాకరమనీ, వ్యవసాయ శాఖ అధికారులతో సర్వే చేయించి రైతులకు సాయం చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట ధూళికట్ట విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఏవో ప్రత్యూష, పెద్దపల్లి ఏవో అలివేణి, ఏఈవో వినయ్ ఉన్నారు.

లారీ ఢీకొని వృద్ధుడికి గాయాలు

పెద్దపల్లి టౌన్, మార్చి23: పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ ఢీకొని పట్టణానికి చెందిన రాములు (70) కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించారు. క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో పెద్దపల్లి ప్రభుత్వ దవాఖనకు తరలించారు. అదే సమయంలో గుండోపోటు రావడంతో సీపీఆర్ చేశారు. చికిత్స చేస్తుండగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు, అక్కడి నుండి హైదరాబాద్‌కు తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు. సమాచారం ఇవ్వాగానే హుటాహుటిన 108 సిబ్బంది వచ్చి క్షతగాత్రుడిఇక చికిత్స అందించారని స్థానికులు సిబ్బందిని అభినందించారు.